క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ నాయకుడికి ఎమ్మెల్సీ పరామర్శ

ఆత్మకూరు : పట్టణంలోని వైఎస్సార్‌సీపీ నాయకుడు, 21 వ వార్డు కౌన్సిలర్ బోయల క్ష్మమ్మ భర్త బోయరాముడును నంద్యాల, కర్నూలు జిల్లాల స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మధుసూదన్ పరామర్శించారు. ఇటీవల బోయ రాముడు ఇటీవల అస్వస్థతతకు గురికాగా బుధవారం ఎమ్మెల్సీ మధుసూదన్ శాసన మండలి సమావేశాలకు వెళ్తూ మార్గం మధ్యలో ఆత్మకూరులోని ఆయన ఇంటికి వెళ్లారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతకుమునుపు కౌన్సిలర్ దంపతులు ఎమ్మెల్సీకి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

గిరిజనులకు 50 శాతం సీట్లు కేటాయించడంపై హర్షం


రాజు నాయక్

వెలుగోడు: కురుపం ఇంజినీరింగ్ కాలేజీల్లో 50 శాతం సీట్లు గిరిజనులకు కేటాయించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గిరిజనులపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ అన్ని విధాల సహకరిస్తున్నారని తెలిపారు. కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి గిరిజన పక్షపాతిగా, తండ్రిని మించిన తనయుడుగా పాలన అందిస్తున్నారన్నారు. సమావేశంలో జీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, నాయకులు పాల్గొన్నారు.

మండపాల వద్ద అన్నదానం


అన్నదానం చేస్తున్న జెన్‌కో ఉద్యోగులు

శ్రీశైలంప్రాజెక్ట్: వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఏపీజెన్‌కో కాలనీలోని విద్యుత్ కళాభారతి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీజెన్‌కో చీఫ్‌ఇంజనీర్ సుధీర్‌బాబు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

యాదవసత్రంలో ..

శ్రీశైలం: క్షేత్ర పరిధిలోని యాదవసత్రం వద్ద గణేష్ విగ్రహానికి పూజలు చేసి అన్నప్రసాద వితరణ చేశారు. సత్రం మేనేజర్ శివయ్య ఆహ్వానం మేరకు భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. అలాగే శ్రీగిరి కాలనీ,సిద్దరామప్ప షాపింగ్ కాంప్లెక్స్‌లో విందు భోజనాలను ఏర్పాటు చేశారు.

అన్ని వ్యాధులకు పుష్కలంగా మందులు


ఆయుర్వేద డాక్టర్‌తో మాట్లాడుతున్న డీడీ డాక్టర్ వెంకటకుమార్‌బాబు

పాములపాడు: స్థానిక ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో అన్ని రకాల రోగాలకు పుష్కలంగా మందులు అందుబాటులో ఉన్నాయని రాయలసీమ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వెంకటకుమార్ బాబు తెలిపారు. బుధవారం స్థానిక ఆయుర్వేద వైద్యశాలను తనిఖీ చేశారు. డాక్టర్ సావిత్రీతో ఓపీ, యోగా ట్రైనర్ల సేవల గురించి ఆరా తీశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 110 ఆయుష్ వైద్యశాలల్లో రూ.3లక్షల ఆధునీకీకరణ పనులు చేస్తున్నట్లు చెప్పారు. రాయలసీమలోని 33 ఆయుర్వేద వైద్యశాలలను అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు తెలిపారు.

డైమండ్ జూబ్లీ ఉత్సవాలను జయప్రదం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

శ్రీశైలంప్రాజెక్ట్: ప్రాజెక్ట్ ఉన్నత పాఠశాల డైమండ్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సున్నిపెంట ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్, సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వీవీ లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం రాత్రి స్పోసా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. అక్టోబర్ 28, 29 తేదీలలో జరిగే డైమండ్ జూబ్లీ పూర్వవిద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించాలన్నారు. శ్రీశైలం డ్యామ్ నిర్మాణంలో పనిచేసిన ఉద్యోగులను, పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులను సన్మానించాలని సూచించారు. అనంతరం డైమండ్ జూబ్లీ కార్యక్రమ నిర్వహణ కోసం కమిటీలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో స్పోసా అధ్యక్షుడు చంద్ర శేఖర్, పూర్వ విద్యార్థులు మగ్బుల్, వెంకటరెడ్డి, ప్రవీణ్, పూర్వ అధ్యాపకులు ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





ఆత్మకూరులో గణనాథుల శోభా యాత్ర ప్రారంభిస్తున్న శిల్పా భువనేశ్వరరెడ్డి, నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథులు,ఎస్‌ఆర్‌ఎమ్‌సీ వద్ద విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న దృశ్యం, నెహ్రూనగర్‌లో నిమజ్జనానికి తరలిస్తున్న గణేష్ విగ్రహాలు


పారుమంచాలలో వినాయకునికి పూజలు నిర్వహిస్తున్న జెడ్పీటీసీ పోచా జగదీశ్వరరెడ్డి, నాయకులు

గంగమ్మ ఒడికి గణనాథుడు

- ఘనంగా వినాయక నిమజ్జనం


ఆత్మకూరు అమ్మవారి శాలలో పూజల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు శిల్పా భువనేశ్వరరెడ్డి, నాయకులు


కొణిదేలలో నిమజ్జనానికి తరలిన వినాయక విగ్రహాలు,


కొత్తపల్లిలో నిమజ్జన వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం


పాములపాడు వద్ద కేసీ కెనాల్‌లో నిమజ్జనమవుతున్న వినాయక విగ్రహం


పీరుసాహెబ్‌పేటలో వేలంపాటలో లడ్డూ దక్కించుకున్న శ్రీరాములు

ఆత్మకూరు: వినాయక చవితి పర్వదినం సందర్భంగా కొలువుతీరిన గణనాథులకు బుధవారం నిమజ్జన కార్యక్రమం జరిగింది. పట్టణంలోని శ్రీవాసవికన్యకాపరమేశ్వరి దేవాలయంలో కొలువుదీరిన వినాయకుడికి వినాయక ఉత్సవ సమితి, పట్టణ ప్రజలు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు పువ్వాడ భాస్కర్, వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజకవర్గం నాయకులు శిల్పా భువనేశ్వరరెడ్డి, కౌన్సిలర్లు విజయచౌదరి, హరిప్రసాద్ విజయ్, కృష్ణమూర్తి, శంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. ప్రజలు సుఖశాంతులతో ఉండాలని గణనాథులను వేడుకున్నారు. తొలి విగ్రహం అమ్మవారి శాల నుంచి బయలుదేరింది. అనంతరం పట్టణంలోని వివిధ పురవీధుల్లో గణనాథులు భక్తుల సందడి, పోలీసు బందోబస్తు మధ్య ఊరేగింపుగా నిమజ్జనానికి బయలు దేరారు. ఊరేగింపు ఎస్సార్ఎంసీ కెనాల్ వద్దకు చేరుకోగా వేద పండితులు పూజల అనంతరం విగ్రహాలను నిమజ్జనం చేశారు. పట్టణంలో ఉత్సవ విగ్రహాలతో పాటు మండలంలోని వివిధగ్రామాలకు చెందిన మరో 10 విగ్రహాలతో కలిసి 45 విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఆత్మకూరు డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆత్మకూరు, నందికొట్కూరు నియోజకవర్గం పరిధిలోని ఎస్‌ఐలు కృష్ణమూర్తి, ఓబులేసులు పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహించారు. ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు.

వెలుగోడులో రూ.54,300లకు లడ్డూ వేలం

వెలుగోడు: మండలంలో విశేష పూజలందుకున్న గణనాథుల నిమజ్జనం బుధవారం ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 55 చోట్ల వినాయక ప్రతిమలను ఊరేగిస్తూ నిమజ్జనం చేశారు. వెలుగోడు పట్టణంలో 35 ప్రాంతాల్లో కొలువుదీరిన గణనాథులను శివారులోని గాలేరు వాగులో నిమజ్జనం చేశారు. గంగాబావి వీధిలోని వినాయక మండపం వద్ద నిర్వహించిన లడ్డూ వేలంలో అత్యధికంగా పెంట్లవెళ్లి బాలమ్మ కుమారులు నాగేశ్వరరావు, రవికుమార్ రూ.54,300లకు దక్కించుకోగా, అమ్మవారి శాలలో వరద పవన్ కుమార్ రూ.25,116లకు లడ్డును వేలంలో దక్కించుకున్నారు. సర్పంచ్ వేల్పుల జయపాల్, పంచాయతీ అధికారులు నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ఎస్‌ఐ వెంకట ప్రసాద్ పటిష్ట బందోబస్తు చేపట్టారు.

మహానంది: మండలంలోని గాజులపల్లె, బుక్కాపురం, బొల్లవరం, గోపవరం తదితర గ్రామాల్లో బుధవారం వినాయకుడి నిమజ్జనోత్సవం వేడుకలు వైభవంగా నిర్వహించారు. మహానంది ఎస్సై నాగేంద్రప్రసాద్, పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

భక్తిశ్రద్ధలతో నిమజ్జన వేడుకలు

పగిడ్యాల: వినాయక చవితిని పురస్కరించుకుని మండల పరిధిలోని గ్రామాల్లో కొలువుదీరిన గణేష్ విగ్రహాల నిమజ్జన వేడుకలు బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణేష్ విగ్రహాలను గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. అనంతరం కేసీ కాలువలో నిమజ్జనం చేశారు. ముచ్చుమర్రి ఎస్‌ఐ నాగార్జున బందోబస్తు చర్యలు చేపట్టారు. స్థానిక కుంట వీధికి చెందిన గణేష్ యూత్ సభ్యులకు పుల్యాల చరణ్‌రెడ్డి జ్ఞాపకార్థం గ్రామ సర్పంచ్ పెరుమాళ్ల శేషన్న టీ షర్ట్స్ పంపిణీ చేశారు.

నందికొట్కూరు రూరల్ : మండల పరిధిలోని గ్రామాల్లో బుధవారం వినాయక విగ్రహా నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. విగ్రహాలను కేసీ కాలువలో నిమజ్జనం చేసేందుకు గ్రామంలోని పుర వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు.

కొత్తపల్లి: మండల పరిధిలోని గ్రామాలలో కనుల పండువగా వినాయకుడి నిమజ్జన వేడుకలు నిర్వహించారు. విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామాల శివారుల్లోని చెరువులలో, వాగులలో, సంగమేశ్వరం వద్ద కృష్ణానదిలో నిమజ్జనం చేశారు.

పాములపాడు: మూడు రోజుల పాటు పూజలందుకున్న వినాయకుడికి బుధవారం జరిగిన నిమజ్జన మహోత్సవాన్ని ప్రజలు సంబరాలతో జరుపుకున్నారు. అనంతరం కేసీ కెనాల్‌లో స్వామి వారి నిమజ్జనం జరిగింది. ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల నుంచి వినాయక విగ్రహాలను నిమజ్జనం నిమిత్తం మండలంలోని యర్రగూడూరు గ్రామానికి తీసుకొచ్చిఎస్‌ఆర్‌ఎంసీ కాలువలో నిమజ్జనం చేశారు.

మిడుతూరు:మండల కేంద్రమైన మిడుతూరుతో పాటు గ్రామాల్లో కొలువుదీరిన గణనాథుల నిమజ్జనోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. యువత రంగులు చల్లుకుంటూ మేళతాళాల మధ్య కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పీరుసాహెబ్ పేట, మిడుతూరు గ్రామాలలో వినాయకుడి లడ్డూలను వేలం వేయగా పీరుసాహెబ్‌పేటలో శ్రీరాములు అనేవ్యక్తి రూ.10500లకు దక్కించుకున్నాడు.

జూపాడుబంగ్లా: మండలంలోని తాటిపాడు, జూపాడుబంగ్లా, తంగడంచ, మండ్లెం, పారుమంచాల, పి.లింగాపురం, తర్తూరు, భాస్కరాపురం గ్రామాల్లోని వినాయకుని ప్రతిమలకు కడసారి పూజలు నిర్వహించి వీడ్కోలు పలికారు. ఎస్‌ఐ మారుతిశంకర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు. తర్తూరులో రూ.45వేలకు లడ్డూ వేలం వేయగా గ్రామానికి చెందిన పెద్ద ముంతల సుధాకర్‌రెడ్డి అత్యధికంగా రూ.45వేలకు వేలం దక్కించుకున్నాడు.

విధిగా తాగునీటి పరీక్షలు చేయాలి


నీటి పరీక్ష కిట్లపై అవగాహన కల్పిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్

పగిడ్యాల: ఇంజినీరింగ్ అసిస్టెంట్లు తాగునీటి పరీక్షలను విధిగా నిర్వహించి, రికార్డ్‌లో నమోదు చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్ సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటరమణ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్స్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 6న ఆంజనేయనగర్, బీరవోలు, పగిడ్యాల గ్రామాల్లో అతిసారం ప్రబలి పలువురు అస్వస్థతకు గురైన నేపథ్యంలో తాగునీటి పరీక్షలను విధిగా నిర్వహించి, ఫలితాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. అన్ని గ్రామ పంచాయతీలలో పరీక్షా కిట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రికార్డుల నిర్వహణనే ఉద్యోగుల పనితీరుకు అద్దం పడుతాయని, అవే వారిని కాపాడుతాయన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నాగేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు ఉపేంద్రారెడ్డి, సమత యశోధర, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

పత్తిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి


పత్తి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

నందికొట్కూరు రూరల్ : రైతులు పత్తిపంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త రామకృష్ణారావు అన్నారు. బుధవారం మండల పరిధిలో రైతులు సాగు చేసిన పత్తి పంటలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పత్తిలో రసం పీల్చే పురుగు నివారణకు రసాయన మందులు ఎకరాకు ఇమిడాక్లోప్రిడ్ 2 మి.లీ లేదా ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా.లీ కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. గులాబీ రంగు పురుగు నివారణకు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ విజయశేఖర్, ఏవో షేక్షావలి, రైతులు పాల్గొన్నారు.

మిడుతూరు: పంటసాగులో సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించ వచ్చని నంద్యాల జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త సరళమ్మ, విస్తరణ శాస్త్రవేత్త ప్రసాద్‌బాబు అన్నారు. బుధవారం మండలంలోని తలముడిపి గ్రామంలో మిరప, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ మిరప పంటలో ముడత, ఆకుముడత తెగుల్లు నివారణకు తీసుకోవాల్సి జాగ్రత్తలను రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా మొక్కజొన్న పైరులో కత్తెర పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ అశోక్, నూరున్నీస,రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి రస్తా ఏర్పాటుకు చర్యలు

పాములపాడు: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం -2కు రస్తా ఏర్పాటుపై ఎంపీడీఓ గోపీకృష్ణ, ఏపీడీపీఓ మంగవల్లి బుధవారం పరిశీలించారు. ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ సెంటరుకు రస్తా సమస్య ఏర్పడింది. ఈ విషయం పై గతంలో ఆ సెంటర్ టీచర్ ఎంపీడీఓ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వారు పరిశీలించి.. రస్తాలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించాలని ఆదేశించారు. అలాగే అంగన్‌వాడీ సెంటర్ 4 నూతన భవనం నిర్మాణం పూర్తైనప్పటికి విద్యుత్ సౌకర్యం, పెయింటింగ్ వేయకపోవడంతో ప్రారంభానికి నోచుకోక నిరుపయోగంగా మారిన భవనాన్ని పరిశీలించారు. గ్రామ పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులతో మిగులు పనులు చేయిస్తామని చెప్పారు. ఈఓపీఆర్డీ శ్రీనివాసులు నాయుడు, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

ఆధార్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

వెలుగోడు: ఆధార్ అప్డేషన్ స్పెషల్ డ్రైవ్ (ప్రత్యేక శిబిరం)క్యాంపును బుధవారం వేల్పనూరు- 1వ సచివాలయం, గుంతకందాల సచివాలయాల పరిధిలో ప్రారంభించారు. వేల్పనూరు డిజిటల్ అసిస్టెంట్ చక్రధర్‌రావు, గుంతకందాలలో నాగేంద్ర శిబిరాలను ప్రారంభించారు. 2010 నుంచి 2016 వరకు ఆధార్ కార్డులను ఎటువంటి ఆధారాలు లేకుండానే జారీ చేశారని, తమ ఆధార్ కార్డు డాక్యుమెంట్లను అప్డేట్ కచ్చితంగా చేసుకోవాలని సూచించారు. ఈ నెల 21న బోయరేవుల, మోతుకూరు, 22న వెలుగోడు-1, వెలుగోడు-2, 23న వెలుగోడు-3, వెలుగోడు 4వ సచివాలయ పరిధిలో క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ షేక్ అమానుల్లా తెలిపారు.

ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి

జూపాడుబంగ్లా: గ్రామసచివాలయాల్లో ఏర్పాటు చేస్తున్న ఆధార్‌సెంటర్లను సద్వినియోగం చేసుకొని ఎంపీడీఓ సుబ్రమణ్యశర్మ తెలిపారు. ఈనెల 21న తర్తూరు, 80బన్నూరు, 22న తంగడంచ, తాటిపాడు, 23న మండ్లెం సచివాలయాల్లో క్యాంపులు ఉంటాయన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే వేగవంతం చేయాలి


దుద్యాలలో టోకెన్ అందజేస్తున్న వైద్యురాలు దీపానాగవేణి

కొత్తపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను వేగవంతం చేయాలని డాక్టర్ దీపానాగవేణి అన్నారు బుధవారం కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దుద్యాల గ్రామంలో సర్వే కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాల్లోనే ఈనెల 30 నుంచి క్యాంపులు ఏర్పాటు చేసి మెరుగైన ఆరోగ్య సేవలు అందిస్తామన్నారు.

ఆరోగ్య సురక్ష విజయవంతం చేద్దాం

జూపాడుబంగ్లా: జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతం అయ్యేలా వలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది, గృహ సారథులు కృషి చేయాలని జేసీఎస్ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, డీఎల్ఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఎల్ఓ వినోద్, బాలయ్య, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు తోకల కృష్ణారెడ్డి, తూడిచెర్ల సర్పంచ్ బాలమద్దిలేటి, తర్తూరు సర్పంచ్ పీఎం నాగిరెడ్డి, తెలిపారు. బుధవారం తర్తూరు, మండ్లెం, తూడిచెర్ల గ్రామాల్లో జగనన్న ఆరోగ్యసురక్ష అవగాహన సదస్సులు నిర్వహించారు.

ఈ-కేవైసీ తప్పనిసరి

కొత్తపల్లి: ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటను ఈ క్రాప్ నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈ-కేవైసీ తప్పనిసరిగా చేయించాలని ఏఓ మహేష్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని గోకవరం గ్రామంలో జరగుతున్న ఈ-క్రాప్ బుకింగ్‌ను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కేవలం పంట నమోదు చేసుకుని ఈ- కేవైసీ చేయించుకోకపోతే రైతులకు ప్రభుత్వం అందించే పథకాలు రావన్నారు. కార్యక్రమంలో వీఏఏ జహీద్ భాష,తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేకుండా బోర్లు తవ్వితే సీజ్

జూపాడుబంగ్లా: గ్రామాల్లోని ప్రజలు, రైతులు ఎవరైనా అనుమతుల్లేకుండా బోర్లు, బావులు తవ్వకుంటే వాటిని సీజ్ చేస్తామని తహసీల్దార్ పుల్లయ్యయాదవ్ హెచ్చరించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాల్టాచట్టాన్ని అనుసరించి ఎవరైనా ఇళ్లవద్ద, వ్యవసాయ పొలాల వద్ద బోర్లు, బావులు తవ్వించుకోదలిస్తే తహసీల్దార్ కార్యాలయం, జియాలజిస్టు అధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అధికారులు అనుమతి ఇచ్చిన తర్వాతనే బోర్లు, బావులు తవ్వుకోవాల్సి ఉంటుందన్నారు.

రూ.10 లక్షలు పరిహారమివ్వాలి

కొత్తపల్లి: ఆత్మహత్య చేసుకున్న మండలంలోని నందికుంట గ్రామానికి చెందిన రైతు మైలా సుధాకర్ కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షలు పరిహారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శి ఏ.రాజశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి టి .వెంకటేశ్వరరావు, మాబాషా డిమాండ్ చేశారు. బుధవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. వారు మాట్లాడుతూ సుధాకర్ మృతితో కుటుంబం చిన్నాభిన్నం అవుతుందని, కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు.

ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా నూర్జహాన్

జూపాడుబంగ్లా: జూపాడుబంగ్లా ఇన్‌చార్జి ఎంపీడీఓగా కార్యాలయ సూపరింటెండెంట్ నూర్జహాన్‌కు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం నుంచి ఆమె బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇక్కడ ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న ఈఓపీఆర్డీ సుబ్రమణ్యశర్మకు ఎంపీడీఓగా పదోన్నతి లభించడంతో జిల్లాకు బదిలీ చేశారు.

పీర్ల చావిడీ మరమ్మతుకు విరాళం

పాములపాడు: మండలంలోని వాడాల గ్రామంలో పీర్ల చావిడీ నిర్మాణానికి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి రూ.30 వేలు విరాళంగా ఇచ్చారు. బుధవారం మండలంలోని తుమ్మలూరు గ్రామంలో వాడాల గ్రామానికి చెందిన ఈశ్వరయ్య, గ్రామపెద్దలు పలువురు వెళ్లి ఆయనను కలిశారు. గ్రామంలో పీర్ల చావిడీ నిర్మాణం చేపట్టామని తమ వంతు ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. వెంటనే రూ.30వేల ఇస్తానని తెలిపారు.

కేసీ కాల్వ కింద వరిపంట వేసుకోవద్దు

జూపాడుబంగ్లా: కేసీ కాల్వ ఆయకట్టు రైతులు వరిపంటను సాగుచేసుకోవద్దని ఏఓ కృష్ణారెడ్డి సూచించారు. బుధవారం ఆయన మండలంలోని 80బన్నూరు, ఘణపురం రెవెన్యూ పరిధిలో జరుగుతున్న ఈ-క్రాప్ బుకింగ్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున కేసీ కాల్వకు వారంబంది ప్రకారంగా సాగునీరు సరఫరా చేస్తామని అధికారులు పేర్కొన్నారన్నారు. ఈ మేరకు వరిసాగుచేసిన పొలాలకు సాగునీరు అందక పంట నష్టం సంభవించే అవకాశాలున్నందున రైతులు వరి సాగుచేసుకోవద్దని తెలిపారు. ఆయకట్టు రైతులు కేవలం ఆరుతడి పంటలను మాత్రమే వేసుకోవాలన్నారు.

మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే శిల్పా


ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల శ్రీభ్రమరాంబామల్లికార్జున స్వామివార్లను బుధవారం శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి దర్శించుకున్నారు. వీరికి ప్రధానాలయ రాజగోపురం వద్ద ఆలయాధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. వీరు స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆశీర్వచన మండపంలో అర్చకవేదపండితులు ఆశీర్వచనాలు పలుకగా, అధికారులు స్వామివార్ల శేషవస్త్రాలు, లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

- మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి
- నియోజకవర్గ స్కూల్ గేమ్స్ పోటీలు ప్రారంభం


జిల్లాకు ఎంపికైన బాల్‌బ్యాడ్మింటన్ జట్టు


పోటీలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్, ఎంపీపీ, జెడ్పీటీసీ


కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు


జిల్లాకు ఎంపికైన టెన్నికాయిట్ జట్టు

నందికొట్కూరు: క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నియోజకవర్గ స్థాయి కబడ్డీ, ఖోఖో, త్రోబాల్, పుట్‌బాల్, టెన్నికాయిట్, బాల్‌బ్యాడ్మింటన్, యోగా, అథ్లెటిక్స్ అండర్-14, అండర్-17 స్కూల్ గేమ్స్ సెలెక్షన్ పోటీలను ఎంపీపీ మురళీ కృష్ణారెడ్డి, కొత్తపల్లి జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ రహత్‌తో కలిసి ప్రారంభించారు. చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేసిందన్నారు. క్రీడలపై ఆసక్తి పెంచుకుని మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజశేఖర్‌బాబు, ఎంఈఓ ఫైజున్నీసాబేగం, జిల్లా ఎస్‌జీఎఫ్ నిర్వాహక కార్యదర్శి శ్రీనాథ్, జిల్లా శాప్ కో ఆర్డినేటర్ రవికుమార్, హెచ్ఎం రామిరెడ్డి, నియోజకవర్గ ఎస్‌జీఎఫ్ కో ఆర్డినేటర్ డోరతి, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా నిమజ్జన ఏర్పాట్లు


కేసీ కాల్వ వద్ద నిమజ్జనం చేసే ప్రదేశాన్ని పరిశీలిస్తున్న అధికారులు

జూపాడుబంగ్లా: అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా విఘ్ననాయకుని ప్రతిమల నిమజ్జనం కార్యక్రమం పూర్తయ్యేలా సమన్వయంతో కృషి చేయాలని తహసీల్దార్ పుల్లయ్యయాదవ్, ఎంపీడీఓ సుబ్రమణ్యశర్మ సూచించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిమజ్జనం ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంతో పాటు నందికొట్కూరు నుంచి కూడా విగ్రహాలు రానుండటంతో జూపాడుబంగ్లా కేసీ కాల్వ వద్ద ఎలాంటి తోపులాటలేకుండా వరుసక్రమంలో ప్రతిమలు నిమజ్జనం జరిగేలా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే తాగునీటి ఏర్పాట్లు చేయించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగేంద్రకు సూచించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ మేరీజయంతి, పీఆర్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

జూపాడుబంగ్లా: వర్షాభావ పరిస్థితుల వల్ల ఖరీఫ్‌లో రైతులు సాగుచేసిన పంటలకు తీవ్రనష్టం వాటిల్లిందని, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు కర్ణ డిమాండ్ చేశారు. ఈ విషయమై బుధవారం పారుమంచాల సచివాలయ ఉద్యోగులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దుబాయ్‌బాబు, రసూల్, సగినేల బాలస్వామి, నూర్‌బాషా, ఖలీల్‌స్వామి, దాసు తదితరులు పాల్గొన్నారు.

'గడప గడప నిధుల'తో ఇంటింటికీ కుళాయి


కుళాయిల పనితీరును పరిశీలిస్తున్న డీఈ విద్యాసాగర్

జూపాడుబంగ్లా: మండలంలోని రామసముద్రం గ్రామంలో గడప గడప నిధులతో ఇంటింటికీ ఏర్పాటు చేసిన కుళాయిలను ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విద్యాసాగర్ బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. రూ.5లక్షల గడప గడప నిధులతో ఇంటింటికీ వేసిన కుళాయిల పనితీరు, పనుల నాణ్యతను పరిశీలించారు. అలాగే తాటిపాడు, జూపాడుబంగ్లా, 80బన్నూరు గ్రామాల్లో గడప గడప నిధులతో చేస్తున్న డ్రైనేజీ, కల్వర్టుల నిర్మాణం పనులను పరిశీలించి పనుల్లో నాణ్యతతలెత్తకుండా చూడాలని ఏఈ నాగేంద్రకు సూచించారు.